శ్రీరామ నవమికి సర్వం సిద్ధం

కీసర/ఘట్‌కేసర్/ఉప్పల్, ఏప్రిల్ 16: శ్రీ రామనవమి పురస్కరించుకొని బుధవారం నిర్వహించనున్న సీతారామచంద్రస్వామి కల్యాణమహోత్సవానికి మేడ్చల్, ఉప్పల్, మల్కాజిగిరి నియోజకవర్గాల పరిధిలోని పలు ఆలయాల నిర్వాహకులు సర్వం సిద్ధం చేశారు. ఈమేరకు ఉప్పల్‌లోని ధర్మపురికాలనీ సాయిబాబా ఆలయంలో, ఘట్‌కేసర్ మండలంలోని పలు గ్రామాల్లో హన్ మాన్,సీతారాములు,వేంకటేశ్వర స్వామి ఆలయాల్లో,కీసర మండల కేంద్రం లోని శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయంలో కల్యాణ మహోత్సవానికి ఆయా ఆలయాల నిర్వహకులు పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేశారు.

వేసవి సైన్స్ శిక్షణ శిబిరం గోడపత్రిక ఆవిష్కరణ

గోడపత్రికను ఆవిష్కరిస్తున్న జనవిజ్ఞానవేదిక ప్రతినిధులు

కాప్రా, ఏప్రిల్ 16: జన విజ్ఞాన వేదిక కాప్రా, మల్కాజిగిరి, కీసర మండల కమిటీల ఆధ్వర్యంలో నిర్వహించే వేసవి సైన్స్ శిక్షణ శిబిరాలను విజయవంతం చేయాలని ఈటీడీసీ శాస్త్రవేత్త కర్రెమల్లేశం కోరారు. మంగళవారం ఈసీఐఎల్ లోని సంస్థ కార్యాలయం ప్రాంగణంలో జనవిజ్ఞానవేదిక ఆధ్వర్యంలో నిర్వ హించే వేసవి సైన్స్ శిక్షణ శిబిరానికి సంబంధించిన గోడపత్రికను ఆయన ఆవి ష్కరించారు. ఈ సందర్భంగా ప్రతినిధులు మాట్లాడుతూ కాప్రా మండల పరి ధిలో సౌత్‌కమలానగర్‌లో శ్రీమేధా విద్యామందిర్ హైస్కూల్‌లో ఈనెల 25 నుంచి మే4వ తేదీ వరకు ఉదయం 8 నుంచి 10 గంటలవరకు ఉచిత వేసవి శిక్షణ సైన్స్ శిబిరాన్ని నిర్వహిస్తున్నట్టు తెలిపారు. కుషాయిగూడ, కాప్రా, చర్ల పల్లి, కమలానగర్, గాయత్రీనగర్, మహేష్‌నగర్, ఏఎస్‌రావునగర్, మౌలాలి, తదితర ప్రాంతాల విద్యార్థినీవిద్యార్థులు ఈ సమ్మర్ క్యాంపును సద్వినియోగం చేసుకోవాలని, వివరాలకు 9491550128,9246543662,8919204421 సంప్రదించాలని కోరారు.

ఆకట్టుకున్న 'ప్రేమకు పరాకాష్ట' నాటిక ప్రదర్శన

నాటక ప్రదర్శనలో ఓ సన్నివేశం

మల్లాపూర్, ఏప్రిల్ 16: తెలుగు నాటక రంగ దినోత్సవాన్ని పురస్కరించు కొని మల్లాపూర్ డివిజన్ నెహ్రూనగర్‌లోని శ్రీ ఆంజనేయ స్వామి ఆలయం ప్రాంగణంలో ప్రేమకు పరాకాష్ట 251వ నాటిక ప్రదర్శనను మంగళవారం నిర్వహించారు. రక్తకన్నీరు నాగభూషణం, బళ్లారి రాఘవ అవార్డు గ్రహిత, మాడుగుల వెంకట కృష్ణమోహన్ నటన, రచన, దర్శకత్వం వహించిన ఈ నాటిక ప్రదర్శనలో నటీ నటులు తమ నటనను చక్కగా ప్రదర్శించి చూపరు లను ఎంతగానో ఆకట్టుకున్నారు. నటవర్గం ప్రముఖ రంగస్థల నటి, చంద్రకళ బిరుదు గ్రహిత జి. మనుప్రియ, రంగస్థల టి.వి, సినీ నటుడు ఐరేని రమేష్ గౌడ్, రాఘవమ్మ, తదితరులు పాల్గొన్నారు.

యూత్ కాంగ్రెస్ రాష్ట్ర జాయింట్ సెక్రటరీగా సంతోష్‌రెడ్డి

ఉప్పల్, ఏప్రిల్ 16: రాష్ట్ర యూత్ కాంగ్రెస్ జాయింట్ సెక్రటరీగా నాచారం వీఎస్‌టీకాలనీకి చెందిన మాజీ సైనికుడు మామిడాల సంతోష్‌రెడ్డి నియమితు లయ్యారు. ఈమేరకు యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు శివసేనారెడ్డి మంగళవారం నియామకపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సంతోష్‌రెడ్డి మాట్లాడుతూ పదవి రావడానికి సహకరించిన పెద్దలకు రుణపడి ఉంటానన్నారు.

23న మండల సర్వసభ్య సమావేశం

కీసర, ఏప్రిల్ 16: కీసర మండల సర్వసభ్య సమావేశం ఈనెల 23న ఉదయం 11గంటలకు మండల పరిషత్ సమావేశ మందిరంలో ఎంపీపీ మల్లా రపు ఇందిరలక్ష్మీనారాయణ అధ్యక్షతన నిర్వహిస్తున్నామని ఎంపీడీవో పి. గ్యామా తెలిపారు. ఎంపీటీసీలు, అధికారులు సకాలంలో హాజరై సమావేశాన్ని విజయవంతం చేయాలని కోరారు.

అక్రమ నిర్మాణాల కూల్చివేత

మేడ్చల్ రూరల్, ఏప్రిల్ 16: మేడ్చల్ మండలంలోని నూతన్‌కల్ గ్రామంలో అక్రమంగా వెలిసిన వెంచర్ ప్రహరీని అధికారులు కూల్చివేయించారు. గ్రామం లోని సర్వే నంబర్ 653, 672, 681, 682, 663లో ఓ వెంచర్‌ను కొందరు వ్యక్తులు ఏర్పాటు చేసి ఎలాంటి అనుమతి లేకుండా ప్రహరీతో పాటు గేటు ఏర్పాటు చేశారు. దీంతో తమ పొలాలకు వెళ్లడానికి ఇబ్బంది కలుగుతున్నదని గ్రామ రైతులు అధికారులకు ఫిర్యాదు చేశారు. సదరు వెంచర్ యజమానికి నోటీసులు అందజేసినా స్పందించకపోవడంతో మంగళవారం ఎంపీవో వినూ త్నరెడ్డి, పంచాయతీ కార్యదర్శి ఉమాదేవి అక్రమ నిర్మాణాలను తొలగించారు.

రేషన్ బియ్యం పట్టివేత

ఘట్‌కేసర్,ఏప్రిల్16: ఘట్‌కేసర్ పోలీసులు రేషన్ బియ్యాన్ని మంగళవారం పట్టుకున్నారు. సీఐ సైదులు కథనం ప్రకారం.. యాదాద్రి జిల్లా తుర్కపల్లికి చెందిన గుగులోత్ పద్య అనే వ్యక్తి ఘట్‌కేసర్ మున్సిపాలిటీ బొక్కోనిగూడ నుంచి మూడు క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని అక్రమంగా వాహనంలో తరలి స్తుండగా సమాచారం అందుకున్న పోలీసులు పట్టుకున్నట్లు సీఐ తెలిపారు. ఇబ్రహీంపట్నం ప్రాంతంలోని ఇటుక బట్టీల కార్మికులకు విక్రయించేందుకు తరలిస్తున్నట్లు పోలీసులు విచారణలో తేలింది. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

ప్రథమ చికిత్స కేంద్రం సీజ్

గుండ్లపోచంపల్లిలో ప్రథమి చికిత్స కేంద్రాని సీజ్ చేస్తున్న జిల్లా వైద్యాధికారి రఘునాథ స్వామి

మేడ్చల్ రూరల్, ఏప్రిల్ 16: గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీలో అనుమతి లేకుండా నిర్వహిస్తున్న ప్రథమ చికిత్స కేంద్రాన్ని జిల్లా వైద్యాధికారి రఘునాథ స్వామి మంగళవారం సీజ్ చేశారు. గుండ్లపోచంపల్లిలో ఆర్ఎంపీ మేఘావత్ కవిత ప్రథమి చికిత్స కేంద్రాన్ని నిర్వహిస్తున్నది. ఈ కేంద్రంలో నిబంధనలకు విరుద్ధంగా ఇంజక్షన్లు, ఫ్లూయిడ్స్ ఇస్తున్నందున నేషనల్ మెడికల్ కమిషన్ నిబంధనల ప్రకారం కేంద్రాన్ని సీజ్ చేసినట్లు జిల్లా వైద్యాధికారి తెలిపారు. ప్రజారోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని చర్యలు తీసుకున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ జిల్లా వైద్యాధికారి నారాయణ, మేడ్చల్ మండల వైద్యాధికారి లావణ్య, గుండ్లపోచంపల్లి బస్తీ దవాఖాన వైద్యాధికారి రశీనివాస్, పోలీస్, రెవన్యూ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

విస్తృతంగా బీజేపీ ప్రచారం

కేపీహెచ్‌బీ కాలనీ, ఏప్రిల్ 16: మూడోసారి ప్రధానిగా మోదీ బాధ్యతలు చేప ట్టాలంటే మల్కాజిగిరిలో బీజేపీ అభ్యర్థి ఈటల రాజేందర్‌ను గెలిపించుకోవా లని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు వడ్డేపల్లి రాజేశ్వర్‌రావు అన్నారు. మంగళ వారం పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఈటల రాజేందర్ గెలుపు కోసం బాలాజీనగర్‌లో ఇంటింటికి తిరుగుతూ ప్రచారం చేశారు.

'రాగిడి'ని భారీ మెజార్టీతో గెలిపించాలి

- ఎన్నికల సన్నాహక సమావేశంలో ఎమ్మెల్యేలక్ష్మారెడ్డి
- జోరుగా బీఆర్ఎస్ ప్రచారం
- జవహర్‌నగర్‌లో 'రాగిడి' సతీమణి సమావేశం
- ప్రజల నుంచి అనూహ్య స్పందన

మల్లాపూర్ డివిజన్‌లో సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, సమావేశానికి హజరైన బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు

కార్యకర్తల సమావేశంలో పాల్గొన్న రాగిడి సతీమణి రజిని, అధ్యక్షుడు కొండల్ ముదిరాజ్

మల్లాపూర్, ఏప్రిల్ 16: మల్కాజిగిరి పార్లమెంట్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించా లని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి బీఆర్ఎస్ నాయ కులు కార్యకర్తలకు పిలుపునిచ్చారు. స్థానిక కార్పొరేటర్ పన్నాల దేవేందర్‌రెడ్డి అధ్యక్షతన మంగళవారం మల్లాపూర్ డివిజన్ ఎస్.ఎల్.ఎన్.ఎస్ ఫంక్షన్ హాల్‌లో జరిగిన బీఆర్ఎస్ సన్నాహక సమావేశానికి ఆయన నియోజకవర్గం ఇన్‌చార్జి జహంగీర్‌తో కలిసి హాజరైయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి కార్యకర్త మల్కాజిగిరిలో గులాబీ జెండా ఎగురవేసిలా కృష చేసి ఎంపీ సీటును కేసీఆర్‌కు కానుకగా ఇవ్వాలన్నారు. కార్పొరేటర్ దేవేందర్‌రెడ్డి మాట్లాడుతు మల్లా పూర్ డివిజన్ నుంచి అత్యధిక మెజార్టీ ఇచ్చేందుకు ప్రతీ ఒక్కరు నడుం బిగించి పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ ప్రధాన కార్యదర్శి వాసుగౌడ్, నాయకులు కార్యకర్తలు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

కరువు తెలంగాణగా మార్చింది కాంగ్రెస్సే

జవహర్‌నగర్: మల్కాజిగిరిలో రాగిడి లక్ష్మారెడ్డి ప్రచారం రువ్వడిగా సాగుతుందని, కారు జోరుకు బీజేపీ, కాంగ్రెస్‌లు సప్పబడ్డాయని బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి సతీ మణి రజిత అన్నారు. మంగళవారం జవహర్‌నగర్ కార్పొరేష న్‌లో బీఆర్ఎస్ అధ్యక్షుడు కొండల్ ముదిరాజ్ ఆధ్వర్యంలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమా నికి ముఖ్య అతిథిగా రాగిడి రజిని హాజరై మాట్లాడుతూ కాం గ్రెస్ ప్రభుత్వ పథకాలకు గ్యారంటీ లేదని, బీఆర్ఎస్ అమలు చేసిన సంక్షేమ పథకాలను ప్రతి ఇంటికి వెళ్లి వివరించాలని సూచించారు. మాజీ సీఎం కేసీఆర్ తెలంగాణను హరిత తెలం గాణగా మారిస్తే..అనతికాలంలోనే కాంగ్రెస్ ప్రభుత్వం కరువు తీసుకువచ్చిందని ఎద్దేవా చేశారు. బీఆర్ఎస్ కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటామన్నారు. కారు గుర్తుకు ఓటు వేసి రాగిడి లక్ష్మారెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ లలితాయాదవ్, నాయకులు కన్నెమైన నర్సింహయాదవ్, సిద్ధులుయాదవ్, ప్రకాష్, బాల్‌రాజ్, మహేందర్‌యాదవ్, సతీష్‌యాదవ్, ఎల్ల స్వామి, ఖాసీ, రమేష్‌బాబు, జేమ్స్, సంధ్య, మంజుల, స్వప్న, జనలక్ష్మి, ఉపేంద్ర, దండులక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు మెరుగైన సేవలు అందించాలి

మున్సిపల్ ఉద్యోగుల సంఘం నూతన క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ఎంఏయూడీ ప్రిన్సిపల్ సెక్రటరీ దానకిశోర్, యూనియన్ రాష్ట్ర ఫోరం అధ్యక్షుడు ప్రభాకర్‌యాదవ్

జవహర్‌నగర్, ఏప్రిల్ 16: ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని, ఉద్యో గులు నిబద్ధతకు నిదర్శంగా నిలువాలని ఎంఏయూడీ ప్రిన్సిపల్ సెక్రటరీ దానకిశోర్ అన్నారు. మంగళవారం టీఎన్‌జీవో మున్సి పల్ ఎంప్లాయిస్ ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు ప్రభాకర్‌యాదవ్ ఆధ్వర్యంలో పిన్సిపల్ సెక్రటరీ దానకిశోర్ సమక్షంలో మున్సిపల్ యూనియన్ నూతన క్యాలెండర్‌ను ఆవిష్క రించారు.ఈ సందర్భంగా ప్రభాకర్‌యాదవ్ మాట్లాడుతూ మున్సిపల్ ఉద్యోగుల హక్కుల కోసం నిరంతరం పోరాటం చేస్తా నని అన్నారు.

అనంతరం దానకిశోర్‌ను కలిసి పుష్ప గుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ సెక్రటరీ సైదా నాయక్, రాష్ట్ర కార్యదర్శి వెంకటగోపాల్, టీఎన్‌జీవో రాష్ట్ర అధ్యక్షుడు జగదీశ్వర్, కిషన్, వివిధ జిల్లాల యూనియన్ నాయ కులు తదితరులు పాల్గొన్నారు.

ఆర్కేపురం చెరువులో.. పేరుకుపోయిన గుర్రపు డెక్క

ఆర్కేపురం చెరువులో పేరుకుపోయిన గుర్రపు డెక్క

- స్థానికులపై దోమల దండయాత్ర
- ఫిర్యాదు చేసినా పట్టించుకోని అధికారులు
- రోగాల బారిన పడుతున్నామని ఆవేదన
- గుర్రపు డెక్కను తొలగించాలని వేడుకోలు

నేరేడ్‌మెట్, ఏప్రిల్ 16: ఆర్కేపురం చెరు వులో పేరుకుపోయిన గుర్రపు డెక్కను త్వరగా తొలగించాలని ఎంటాలజీ శాఖ అధికారులకు ఆర్కేపురం సమీపంలోని బ్యాంక్‌కాలనీ, ఆర్కే పురం, బాలాజీకాలనీ తదితర కాలనీవా సులు విజ్ఞప్తి చేస్తున్నారు. గుర్రపు డెక్క పెర గడం వల్ల దోమలు వృద్ధి చెంది స్థానికులకు కంటిపై కునుకు లేకుండా చేస్తున్నాయని స్థాని కులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దోమల నివారణకు చర్యలు తీసుకోవాలని స్థానికులు మున్సిపల్ అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకున్న పాపాన పోలేదని వారు ఆరో పించారు. దోమలు పెరగాకుండా మందులు స్ప్రే చేయాలని కోరారు. చెరువులోకి ము రికి నీరు చేరకుండా తూము నుంచి వెళ్లే మార్గాన్ని పరిశీలించి పటిష్టమైన చర్యలు చేపట్టాలని అధికారులను స్థానికులు కోరుతున్నారు. ఇప్పటికైనా వెంటనే గుర్రుపు డెక్కను తొల గించి.. దోమల నివారణ చర్య లు తీసుకోవా లని స్థానికులు కోరుతున్నారు.

నిరుపేదలకు సీఎంఆర్ఎఫ్ భరోసా

ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ



లబ్ధిదారు కుటుంబానికి సీఎంఆర్ఎఫ్ మంజూరు పత్రం అందిస్తున్న ఎమ్మెల్యే గాంధీ

మియాపూర్, ఏప్రిల్ 16: నిరుపేదలకు సీఎంఆర్ఎఫ్ సంపూర్ణ ఆర్థిక భరోసాను ఇస్తు న్నదని ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ అన్నారు. పేదరికం ఏ ఒక్కరి అనారోగ్యానికి శాపం కావొద్దన్నదే ఈ పథకం ప్రధాన ఉద్దేశమ న్నారు. మాదాపూర్ డివిజన్ సుభాష్ చంద్ర బోస్ నగర్ కాలనీకి చెందిన రాధికకు అత్యవ సర వైద్య సేవల నిమిత్తం సీఎం సహాయ నిధి నుంచి రూ.35,000 ఆర్థిక సాయం నిధుల మంజూరు పత్రాలను ఎమ్మెల్యే గాంధీ మంగ ళవారం తన నివాసంలో బాధిత కుటుంబా నికి అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సీఎం సహాయ నిధి ఆర్థిక సాయంతో నిరుపేదలు సైతం కార్పొరేట్ దవా ఖానలలో వైద్య సేవలను పొంది తమ అనా రోగ్యాలను దూరం చేసుకుంటున్నారన్నారు. కొండంత ధైర్యాన్ని బాధితులకు అందిస్తూ సేవలందిస్తున్నదని ఎమ్మెల్యే గాంధీ పేర్కొ న్నారు. నిరంతర సేవల ద్వారా అభాగ్యులను ఆదుకుంటూ నేనున్నానంటూ భరోసాను కల్పిస్తున్నట్లు తెలిపారు. ఈ పథకంను సద్వి నియోగం చేసుకుని ఎందరో పేదలు తమ అనారోగ్యాలను నయం చేసుకుని జీవనోపా ధులతో కుటుంబంతో సంతోషంగా ఉంటు న్నట్లు ఎమ్మెల్యే గాంధీ తెలిపారు. కార్యక్ర మంలో పార్టీ నేతలు సాంబశివరావు, అక్కా రావు, రాములు, బుజ్జన్న, రామకృష్ణ, సత్యం, నర్సింహా, వెంకటేశ్, నర్సింహారావు తదితరులు పాల్గొన్నారు.

– శేరిలింగంపల్లి నియోజకవర్గ ప్రజలకు ఎమ్మెల్యే గాంధీ శ్రీరామ నవమి శుభాకాం క్షలు తెలిపారు. భార్య ప్రేమకు శ్రీరాముడు ఆదర్శప్రాయుడన్నారు.సీతారామ కల్యాణం చెబుతుందని, ఆ ఆదర్శ సీతారామ దంపతు లను స్ఫూర్తిగా తీసుకుని ముందుకు సాగా లని ఎమ్మెల్యే గాంధీ కోరారు. వాడవాడలా నవమి వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వ హించుకోవాలని, ఎటువంటి అసౌకర్యాలు లేకుండా చూడాలని ఎమ్మెల్యే సూచించారు.

బీఆర్ఎస్‌ను గెలిపించుకుందాం

సమావేశం అనంతరం కార్యకర్తలు, నేతలతో ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్, రాగిడి లక్ష్మారెడ్డి

దుండిగల్, ఏప్రిల్ 16: కరోనా వంటి కష్టకాలంలో ప్రజ లను పట్టించుకోని బీజేపీ, కాంగ్రెస్ నాయకులు ఏం అభి వృద్ధినందిస్తారని మల్కాజిగిరి బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి అన్నారు. మంగళవారం రాత్రి మల్కాజి గిరి పార్లమెంట్ ఎన్నికల సన్నాహక సమావేశంలో భాగంగా, కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధి, గాజులరా మారం డివిజన్(125) ఉషోదయకాలనీ కమ్యూనిటీ హాల్ వద్ద జరిగిన ముఖ్య నాయకులు, కార్యకర్తల సమావేశానికి స్థానిక ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్‌తో కలిసి రాగిడి లక్ష్మారెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా రాగిడి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటైన నాటి నుంచి ప్రజలకు కష్టాలు మొదలయ్యాయని, గత 10 ఏండ్లల్లో ఎన్నడూ కనబడని వాటర్ ట్యాంకర్లు కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన నాటి నుంచి జోరుగా తిరుగుతూ ప్రజ లకు నీటి కష్టాలను గుర్తు చేస్తున్నాయన్నారు. కేసీఆర్ ప్రభు త్వంలో తెలంగాణ రాష్ట్రం అభివృద్ధిలో దేశంలోనే నంబర్ వన్ స్థాయికి ఎదిగిందన్నారు. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో ఐటీ రంగంలో పెట్టుబడులు తేవడం, ఫ్లైఓవర్లు నిర్మించ డంలో అభివృద్ధి పథంలోకి నడిపిన ఘనత కేసీఆర్‌కే దక్కు తుందన్నారు. కాంగ్రెస్ పార్టీకి ఓటు వేస్తే బీజేపీ పార్టీకి ఓటు వేసినట్లేనని, అందరూ ఆలోచించి కారు గుర్తుకు ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ మాట్లా డుతూ.. ప్రచారంలో ప్రతి నాయకుడు ఇంటింటికి తిరు గుతూ బీఆర్ఎస్ పార్టీ గెలుపు అవసరాన్ని ప్రజలకు వివ రించాలన్నారు. గత 20 ఏండ్లుగా పదవులు వచ్చినా, రాకున్నా ప్రజా క్షేత్రంలో ఉంటూ ఎన్నో వైద్య శిబిరాలు, సంక్షేమ కార్యక్రమాలు, ఉపాధి కల్పనతో ప్రజల్లో మమేక మైన నాయకుడు మన ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి అని, ఇటువంటి నేతను ఎంపీగా గెలిపించుకుంటే అభివృద్ధి రెట్టింపు అవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ రావుల శేషగిరి, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

కాలనీ సమస్యలను పరిష్కరిస్తా..

మియాపూర్, ఏప్రిల్ 16: ఆల్విన్‌కాలనీ డివిజన్ పరిధిలోని ఆల్విన్ కాలనీ ఫేస్-1 సభ్యులు కార్పొరేటర్ దొడ్ల వెంకటేశ్‌గౌడ్‌ను మంగళవారం మర్యాద పూర్వకంగా కలుసు కున్నారు. ఈ సందర్భంగా కాలనీలో సీసీ రోడ్లు, తాగునీటి సమస్యలను ఆయనకు విన్నవించారు. అనంతరం కార్పొరేటర్ దొడ్ల మాట్లాడుతూ.. కాలనీలో సమస్యలను పరి ష్కరిస్తానని, పక్కా రహదారులు, తగినంత తాగునీటి సరఫరాకు చర్యలు చేపడుతానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో దొడ్ల రామకృష్ణ గౌడ్, సమ్మారెడ్డి, వెంకటేశ్, సంప త్‌రెడ్డి, కృష్ణ, నర్సింగరావు, రఘు, రామ్‌రెడ్డి, సోమయ్య, నర్సింహ, మనోహర్‌రెడ్డి, వెంట కస్వామి, ఖదీర్ పాష పాల్గొన్నారు. డివిజన్ పరిధిలోని కమలమ్మ కాలనీలో వీరాంజ నేయ స్వామి, వరసిద్ధి వినాయక విగ్రహ ప్రతిష్టలో కార్పొరేటర్ వెంకటేశ్ గౌడ్ పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆలయానికి డీవీజీ ట్రస్టు ద్వారా రూ. 21,000 విరాళంగా అందించారు. కార్యక్ర మంలో పాండు, రాజు పటేల్, కృష్ణారావు, మల్లేశ్, మురళీ, శంకర్, ఉమా మహేశ్వర్, పద్మయ్య, శంకర్ పాల్గొన్నారు.

సర్వే నంబర్ 28లో కూల్చి వేతలు

శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలోని మియాపూర్ విలేజ్‌లోని సర్వే నం.28తో పాటు గుట్టల బేగంపేట్ సర్వే నం.63లో పలు అక్రమ నిర్మాణాలను మండల రెవెన్యూ అధి కారులు మంగళవారం కూల్చివేశారు. ప్రభు త్వ స్థలాలను ఆక్రమించి నిర్మాణాలను చేప డితే కూల్చివేతలు తప్పవని ఆర్ఐ శ్రీనివాస్ హెచ్చరించారు. – మియాపూర్, ఏప్రిల్ 16

చందానగర్‌లో చలివేంద్రం ప్రారంభం

కొండాపూర్, ఏప్రిల్ 16: వేసవి తాపం నుంచి ప్రజల దాహార్తిని తీర్చేందుకు చలి వేంద్రాల ఏర్పాటుకు కృషి చేస్తున్నట్లు హోప్ ఫౌండేషన్ చైర్మన్ కొండా విజయ్ కుమార్ అన్నారు. మంగళవారం చందాన గర్ డివిజన్ పరిధిలోని పీజేఆర్ స్టేడియం వద్ద హోప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లా డుతూ... ఎండ తీవ్రత రోజు రోజుకు పెరిగి పోతుందని, ప్రజలు వీలైనంత అధికంగా తాగునీటిని సేవిస్తూ, ఆరోగ్యాలను కాపాడు కోవాలన్నారు. అవసరమైతే తప్ప బయ టకు రాకుండా ఉండాలన్నారు. ఆరోగ్య సమస్యలు తలెత్తుతాయని, వీలైనంత ఎక్కు వగా నీటిని తాగుతుండాలన్నారు.

పీజేఆర్ స్టేడియం వద్ద చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న కొండా విజయ్‌కుమార్

ఆర్‌పీఎల్ క్రికెట్ టోర్నమెంట్ విజేత విరాట్ సొల్యూషన్స్

ఆర్‌పీఎల్ టోర్నమెంట్ విజేత విరాట్ సొల్యూషన్స్ టీం

కొండాపూర్, ఏప్రిల్ 16: నిత్యం కంప్యూటర్లతో కుస్తీ పట్టే సాఫ్ట్‌వేర్ ఇంజి నీర్లు ఆటవిడుపులో భాగంగా నిర్వహిం చిన ఆర్‌పీఎల్ క్రికెట్ టోర్నమెం ట్‌లో మాదాపూర్ లోని విరాట్ సొ ల్యూషన్స్ ఐటీ సంస్థ ఉద్యోగులు విజేతలుగా నిలిచారు. ఈ టోర్నమెంట్‌లో 22 ఐటీ సంస్థలకు చెందిన జట్లు పోటీలో పాల్గొనగా, ఫైనల్‌కు చేరిన విరాట్ సొల్యూషన్స్, ఎమెనిక్స్ వారియర్స్ జట్ల మధ్య సాగిన పోరులో విరాట్ సొల్యూ షన్స్ విజేతగా నిలిచింది. ఈ సందర్భంగా విజేతగా నిలిచిన సంస్థ మేనేజర్ ఖాదర్ మాట్లాడుతూ... నిత్యం బిజిబిజీగా ఉండే ఉద్యోగులు ఇలాంటి క్రీడల్లో ఉత్సాహంగా పాల్గొనడంతో వారిలో నూతన ఉత్తేజం నిండుతుందన్నారు. పోటీల నిర్వాహకులతో పాటు విజేతగా నిలిచిన జట్టును ప్రత్యేకంగా అభినందించారు.

ప్రతి ఉద్యమంలో ముందుండి నడిపించేది పాటే

సమావేశంలో మాట్లాడుతున్న సుద్దాల అశోక్ తేజ

కొండాపూర్, ఏప్రిల్ 16 : ఉద్యమం ఏదైనా సరే మనిషిని ముందుండి నడిపించేది పాటేనని ప్రముఖ సినీ, గేయ రచయిత డాక్టర్ సుద్దాల అశోక్ తేజ అన్నారు. మానవ చరిత్రలో ఆదిమ కావ్యం పాటేనని, అది శ్రమ నుంచే పుట్టిందని ఉత్పత్తి ప్రక్రియలోనూ కాయకష్టంలోనూ పనితో పాటే పాట వర్ధిల్లిందని ఆయన వివరించారు. యూనివర్సిటీ ఆఫ్ గ్రాంట్స్ కమిషన్ మాళవీయ మిషన్ ఉపాధ్యాయ శిక్షణా కేంద్రం, కేంద్రీయ విశ్వవిద్యాలయం హైదరాబాద్, కళాశాల విద్యా శాఖ ఆంధ్రప్రదేశ్ ఆధ్వర్యంలో ఏపీలోని డిగ్రీ కళాశాలల తెలుగు అధ్యాపకులకు కెపాసిటీ బిల్డింగ్ ప్రోగ్రాం(సామర్థ్యాల నిర్మాణ కార్య క్రమం) ప్రారంభోత్సవానికి ఆయన ముఖ్య అతి థిగా హాజరై మాట్లాడారు. యూజీసీ, మాళవీయ మిషన్ టీచర్ ట్రైనింగ్ సెంటర్ ఆధ్వర్యంలో పది రోజులపాటు కొనసాగుతుంది.

అధ్యాపకుల సహాయాచార్యులకు ఆచార్యు లకు శిక్షణ ఇవ్వడం ద్వారా ఉన్నత విద్యా ప్రమా ణాలను పెంపొందించడంలోనూ, పరిశోధన పద్ధ తులను, ప్రమాణాలను రూపకల్పన చేయడం లోనూ కీలకమైన పాత్ర పోషిస్తుందని తెలిపారు. కార్యక్రమంలో డాక్టర్ పి.విజయకుమార్, తెలుగు శాఖ విభాగాధిపతి ఆచార్య దార్ల వెంకటే శ్వరరావు, విద్యార్థులు పాల్గొన్నారు.